**Telugu**

# The Spoken Word

by

WILLIAM MARRION BRANHAM

# "నీ కలము తీసుకుని వ్రాయుము"

## (PICK UP YOUR PEN AND WRITE)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# "నీ కలము తీసుకుని వ్రాయుము"

## (PICK UP YOUR PEN AND WRITE)

ఒక రాత్రి నేను ప్రభువు యొద్ద కనిపెట్టు చున్నాను. పరిశుద్ధాత్మ నా పెన్ తీసికొని వ్రాయమని చెప్పెను. వ్రాయపలెనని నా కలమును తీయుచుండగా ఆయన ఆత్మ సంఘము కొరకు ఒక వర్తమానమును నాకు ఇచ్చెను. దానిని మీకు చెప్పు చున్నాను. అది వాక్యమునకును ఆయన యొక్క పెండ్లి కుమార్తెకును సంబంధించి యున్నది.

నేను నీతో చెప్ప వలెనని ప్రయత్నించు చున్నది ఇది : పునరుత్పత్తి యొక్క నియమము ఏమనగా ప్రతి జాతివి తిరిగి తన జాతినే మరల పుట్టించును. ఆది కాండము 1:11 ప్రకారము కూడా అలాగునే యున్నది. "దేవుడు – గడ్డిని, విత్తనము లిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫల వృక్షములను భూమి మొలిపించు గాకని పలుకగా ఆ ప్రకార మాయెను." ఆ విత్తనములో ఏ విధమగు జీవమున్నదో అది ఆ మొక్క లోనికి వచ్చెను. అది ఫలముగా మారెను. అదే నియమము ఈనాడు సంఘమునకును వర్తించును. ఎటువంటి విత్తనముతో సంఘము ఆరంభమాయెనో అదే తిరిగి ఎదుగును. ముందు వేసిన విత్తనము వలె అది యుండును. ఎందుకనగా ఆ విత్తనమే నాటబడెను. ఈ చివరి దినములలో నిజమగు పెండ్లి కుమార్తె సంఘము (క్రీస్తు సంతానము) మూల రాయిగా వచ్చును. ఆమె ఉన్నతమైన సంఘముగా ఒక జాతిగా యుండి ఆయనకు చేరువగును. పెండ్లి కుమార్తెలో ఉన్నవారు ఆయనను పోలి యుందురు. ఆయన యొక్క స్వరూపమునే వారు కలిగి యుందురు. ఆయనతో ఏకమగుటకు ఇది జరుగును. వారు ఒకటిగా యుందురు. వారు సజీవుడగు దేవుని యొక్క వాక్య ప్రత్యక్షతగా యుందురు. శాఖలు దీనిని ఉత్పత్తి చేయజాలవు. (అక్రమ సంతానము) అవి తమ ఆచారములను, తమ విశ్వాస ప్రమాణములను వాక్యముతో కలిపి ఉత్పత్తి చేయుదురు. ఈ కలగలుపు వలన ఒక సంకర జాతి ఉత్పత్తి యగును.

మొదటి కుమారుడు ఆదాము దేవుని పలుకబడిన వాక్యముగా ఉన్నాడు. తనను ప్రత్యుత్పత్తి చేసికొనుటకు అతనికి పెండ్లి కుమార్తె ఇవ్వబడెను. తన వలె మరియొక దేవుని కుమారునికే ఉత్పన్నము చేసికొనుట అతనికి ఒక వధువు ఇవ్వ బడెను. కాని ఆమె పడిపోయెను. సంకరము ద్వారా ఆమె పతనమాయెను. ఆమె మానవాళి మరణించుటకు కారణమాయెను.

రెండవ కుమారుడు (యేసు) కూడా దేవుని యొక్క పలుకబడిన వాక్య సంతానమై యున్నాడు. ఆదాము వలె అతనికిని పెండ్లి కుమార్తె ఇవ్వబడెను. కాని ఆయనామెను పెండ్లి చేసికొనుటకు ముందే ఆమె కూడా పడిపోయినది. ఆమె కూడా ఆదాము యొక్క భార్య వలె పరీక్షింప బడెను. దేవుని యొక్క వాక్యమును నమ్మి జీవించునో లేక వాక్యమును సందేహించి మరణించునో అని చూచెను. ఆమె సందేహించి వాక్యమును విడిచిపెట్టి మరణించెను.

వాక్యము యొక్క నిజ సంతానముగా యున్న ఒక చిన్న గుంపు నుండి క్రీస్తుకు ఒక ప్రియమగు పెండ్లి కుమార్తెను దేవుడు బహాకరించును. ఆమె ఆయన వాక్యము యొక్క కన్యక. ఆమె కన్యక ఎందుకనగా ఆమెకు ఏ మానవ కల్పిత ఆచారములు లేదా విశ్వాస ప్రమాణములు తెలియవు. పెండ్లి కుమార్తె యొక్క సభ్యులు అన్ని విధములుగాను దేవుని చేత వాగ్దానము చేయబడిన దానిని నెరవేర్చుదురు. కన్యకలో దేవుని యొక్క వాగ్దానములన్నియూ బయలుపరచబడెను.

వాగ్దాన వాక్యము కన్య మరియకు వచ్చెను. ఆయనే ఆ వాగ్దాన వాక్యము. ఆయనే స్వయంగా బయలుపరచబడవలసి యున్నాడు. దేవుడు బయలుపరచ బడెను. ఆ సమయములో ఆయనే స్వయంగా పనిచేసి తన యొక్క స్వంత వాగ్దాన వాక్యమును కన్యకలో నెరవేర్చెను. ఒక దూత ఆమె యొద్దకు వర్తమానమును తీసికొని వచ్చెను. కాని ఆ దూత యొక్క వర్తమానము దేవుని యొక్క వాక్యమే. యెషయా 9:6 ఆయనన గూర్చి వ్రాయబడి యున్న దానినంతటిని ఆయన ఆ సమయములో నెరవేర్చెను. ఎందుకనగా ఆమె ఆయన యొక్క వాక్యమును స్వీకరించెను.

కన్యకయగు పెండ్లి కుమార్తె యొక్క సభ్యులు ఆయనను ప్రేమించెదరు. ఆయన యొక్క శక్తి సామర్థ్యములను వారు కలిగి యుందురు. ఎందుకనగా ఆయనే వారి శిరస్సు. సర్వాధికారము ఆయనకు చెంది యుండును. మన శరీరములోని అవయవములు శిరస్సునకు ఎట్లు లోబడి యుండునో ఆ ప్రకారము వారాయనకు లోబడి యుందురు.

తండ్రి మరియు కుమారుని యొక్క ఏకత్వమును గమనించండి. తండ్రి మొదటగా చూపించితేనే గాని యేసు ఎన్నడునూ ఏ కార్యమును చేయలేదు. యోహాను 5:19 ఈ ఏకత్వము ఇపుడు పెండ్లి కుమారునికిని, ఆయన యొక్క వధువుకును మధ్య ఉండవలసి యున్నది. ఆయన తన యొక్క జీవ వాక్యమును ఆమెకు చూపించును. దానిని ఆమె చేర్చుకొనను. దాని గూర్చి ఎన్నడూ ఆమె

సందేహించదు. కాబట్టి ఆమెకు ఏదియూ, మరణము సహితము హాని చేయ జాలదు. ఎందుకనగా విత్తనమును నాటినపుడు దానిని నీరు పైకి తెచ్చును. దీని యొక్క రహస్యమును చూడండి. వధువులో వాక్యమున్నది. (మరియలో ఉండినట్లు గానే) పెండ్లి కుమార్తె క్రీస్తు యొక్క మనస్సును కలిగి యున్నది. అందువలన ఆమె వాక్యములో ఆయన చేయమన్న దానిని తెలిసికొని చేయును. ఆయన ఆమె వాక్యములో ఆయన చేయమన్న దానిని తెలిసికొని చేయును. ఆయన నామములో ఆజ్ఞాపించబడిన వాక్య ప్రకారముగా ఆమె చేయును. ఎందుకనగా ఆమె "యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు" అనునది కలిగి యున్నది. అప్పుడు ఆ వాక్యము ఆత్మ ద్వారా జీవింపబడి నెరవేరును. నాటబడిన విత్తనమునకు నీరు పోసినపుడు అది పూర్తి పంటను ఇచ్చి దాని ఉద్దేశ్యమును నెరవేర్చును.

పెండ్లి కుమార్తెలో యున్నవారు ఆయన చిత్తమును మాత్రమే చేయుదురు. వారిని ఎవరూ కూడా ప్రక్క త్రోవ పట్టించ లెరు. వారికి "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" యున్నది. లేని యెడల వారు ఊరకుందురు. తమలో క్రియ జరిగించుచున్నవాడు దేవుడే అని, ఆయన తన స్వంత వాక్యమును నెరవేర్చు చున్నాడని వారికి తెలియును. ఆయన ఈ భూమి మీద ఉండి సేవ చేసిన దినములలో తన పనులన్నియూ పూర్తిగా చేయలేదు. కాబట్టి ఇపుడాయన పెండ్లి కుమార్తెలో యుండి ఆమె ద్వారా పని చేయుచున్నాడు. ఆ సంగతి ఆమెకు తెలియును. ఇంకా కొన్ని ప్రత్యేకమగు పనులు చేయు సమయము ఆయనకు రాలేదు. ఇపుడాయన తప్పక చేయవలెను. ఈ ప్రత్యేక కాలము కొరకు ఆయన విడిచి పెట్టిన పనిని ఇపుడాయన పెండ్లి కుమార్తె ద్వారా నెరవేర్చుచున్నాడు.

ఇపుడు మనము యెహోషువా, కాలేబుల వలె నిలబడుదుము. వారికి వలెనె మన వాగ్దాన దేశము కూడా కనుచూపు మేరలోనికి వచ్చి యున్నది. యెహోషువా అనగా "యెహోవాయే రక్షకుడు" అని అర్థము. సంఘమునకు రానై యున్న అంత్య కాలపు నాయకునికి సూచనగా, అనగా నిజమైన నాయకునిగా పోలు వచ్చినట్లు ఉన్నాడు. యెహోషువాతో నమ్మకముగా నిలచి యుండిన వారికి సాదృశ్యముగా కాలేబు యున్నాడు. గుర్తుంచుకొనండి. ఇశ్రాయేలు ఒక వాక్య కన్యకగా యుండునట్లు దేవుడు ప్రారంభమందు చేసెను. కాని వారు ఏదో వేరయినది కావలెనని కోరుకొనిరి. ఈ చివరి కాలపు సంఘము కూడా అలాగే కోరుచున్నది. దేవుడు తన స్వంత నిర్ణయ కాలము వచ్చు వరకు ఇశ్రాయేలును వాగ్దాన దేశము లోనికి కదలనీయకుండా ఉంచెను. నాయకుడగు యెహోషువా మీద జనులు వత్తిడి చేసి యుందురు. "ఆ దేశము మనది. వెళ్ళి స్వాధీనపరచుకొందము. యెహోషువా, నీ పని అయిపోయినది. నీ ఆజ్ఞను నీవు మరచిపోయినట్లున్నావు. ఇంతకు ముందు నీకుండిన శక్తి ఇపుడు లేదు. ఇంతకు ముందు నీవు దేవునితో మాట్లాడెడి వాడవు. దేవుని యొక్క చిత్తమును తెలిసికొనెడి వాడవు. త్వరగా పనిచేసెడి వాడవు. ఇపుడేదో పొరపాటు జరిగి యున్నది." కాని యెహోషువా దేవుని చేత పంపబడిన ప్రవక్త గనుక దేవుని యొక్క

వాగ్దానములను ఎరుగును. కాబట్టి అతడు ఎదురు చూచెను. దేవుని యొద్ద నుండి స్పష్టమగు నిర్ణయము వచ్చు వరకు అతడు ఎదురు చూచెను. కదలవలసిన సమయము వచ్చినపుడు దేవుడు తన సంపూర్ణ నాయకత్వమును యెహాషువా యొక్క చేతులలో ఉంచెను. ఎందుకనగా అతడు వాక్యముతో నిలచి యుండెను. యెహోషువాను దేవుడు నమ్మగలడు కాని ఇతరులను నమ్మలేడు. ఈ అంత్య దినమున కూడా అదియే తిరిగి జరుగును. అదె సమస్య. అదే వత్తిడి.

ఆ ఉదాహరణను మోషేలో మనము చూడగలము. మహా శక్తితో అభిషేకించ బడిన దేవుని యొక్క ప్రవక్త ఒక వింత జననము పొందెను. ఐగుప్తులో నుండి అబ్రహాము యొక్క సంతానమును విమోచించవలసి వచ్చిన నిజ సమయములో ఇతడు పుట్టెను. అతడు ఐగుపులో నిలచి యుండి వారితో వాక్యము గూర్చి వాదించ లేదు. ఆ యాజకులతో తర్కించ లేదు. తనను చేర్చుకొనుటకు జనులు సిద్ధమగు వరకూ అరణ్యములో యుండెను. దేవుడు మోషేను అరణ్యమునకు పిలచెను. ప్రజలు అతనిని చేర్చుకొనుటకు సిద్ధముగా లేరు గనుక, మోషే వేచి యుండ వలసి వచ్చెను. ప్రజలు అర్థము చేసికొందురని మోషే తలంచెను గాని వారు గ్రహించ లేదు.

యెహోవా వాక్కు ప్రత్యక్షమైన ఏలియాను చూడండి. అతడు సత్యమును బోధించి నప్పుడు ఆ దినములలో ఉన్న వర్గము వారు, నేటి అమెరికను యెజెబెలు వర్గమునకు ముందుండు వారుగా నిలచి, వాక్యమును అంగీకరించ లేదు. దేవుడతనిని ఆ స్థలమును విడిచి రమ్మని పిలచెను. ప్రవక్తను మరియు దేవుడిచ్చిన వర్తమానమును నిరాకరించినందుకు ఆ తరమును తెగులుతో మొత్తెను. దేవుడతనిని అరణ్యమునకు పిలచుకొనెను. రాజు పిలచినప్పటికిని అతడు రాలేదు. అతనిని రాజు యొద్దకు రప్పింప వలెనని ప్రయత్నించిన వారు చనిపోయిరి. కాని దేవుడు తన యొక్క నమ్మకస్థుడగు ప్రవక్తతో దర్శనము ద్వారా మాట్లాడెను. అతడు గుహలో నుండి బయటకు వచ్చి ఇశ్రాయేలు వారికి తిరిగి వాక్యమును తెచ్చెను.

ఆ తరువాత బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చెను. అతడు క్రీస్తుకు నమ్మకస్థుడగు ముందు దూత. అతని దినమునకు శక్తి గల ప్రవక్త. అతడు తన తండ్రి యొక్క పాఠశాలకు వెళ్ళలేదు. పరిసయ్యుల యొక్క బడికి కూడా వెళ్ళలేదు – ఏ శాఖ యొద్దకును అతడు వెళ్ళలేదు. కాని అరణ్యములోనికి దేవుని చేత పిలువబడెను. "మెస్సీయా మీ మధ్య ఉన్నాడు" అను దేవుని వర్తమానముతో తనను పంపు వరకు అతడు అచ్చట ఆగి యుండెను.

ఇక్కడ మనము లేఖన సంబంధమగు హెచ్చరికను తీసికొందము. దేవుని యొక్క ప్రత్యక్షత గలిగిన మోషే దినములలో కోరహు లేచి, ఆ మహా శక్తి గల ప్రవక్తను అతడు ఎదిరించలేదా? మోషే వలె జనులను నడిపించు శక్తి తాను కూడా దేవుని యొద్ద నుండి పొందెనని మోషే వలెనె ఇతరులును దైవీక ప్రత్యక్షతలో

భాగస్థులై యున్నారని మోషేతో వివాదపడెను. మోషే ఒక్కడే కాదని, మోషే యొక్క అధికారమును అతడు ధిక్కరించెను. అక్కడున్న జనులు, వారు నిజమగు వాక్యమును వినిరి. వాస్తవమును వారు బాగుగా ఎరుగుదురు. అతడు దేవుని చేత బయలుపరచ బడిన నిజమగు ప్రవక్తయని వారికి తెలియును. వారు కోరహు యొక్క మోసపు మాటలకు పడిపోయిరి. కోరహు లేఖన సంబంధమగు ప్రవక్త కాడు. కాని జనులు గుంపు గుంపులుగా తమ నాయకులతో పాటుగా అతని వెంబడించిరి. ఈనాడు సువార్తికులను చూడండి. వారు తమ బంగారు "దూడ" ప్రణాళికలతో కోరహు వలె యున్నారు. వారు జనులకు చక్కగా కనబడు చున్నారు. కోరహు కూడా మంచిగానే కనబడెను. వారి నుదుటి మీద నుండి రక్తము వచ్చుచున్నది. చేతులలో నుండి నూనె వచ్చు చున్నది. వేదిక మీద నుండి అగ్ని గోళములు వచ్చుచున్నవి. వారు స్త్రీ బోధకులను అనుమతించు చున్నారు. తమ స్త్రీలు జుట్టు కత్తిరించుకొనినా వారికి పరవా లేదు. మగవారి దుస్తులు, పొట్టి బట్టలు ధరించు చున్నారు. వారు దేవుని వాక్యమును అతిక్రమించు చున్నారు. తమ స్వంత ఆచారములను, విశ్వాస ప్రమాణములను వెంబడించు చున్నారు. వారిలో ఎటువంటి విత్తనమున్నదో అర్థమగు చున్నది. కాని జనులందరును మోషే మీద తిరుగబడి దేవుని యొక్క వాక్యమును విడిచిపెట్ట లేదు. ఆలాగు జరుగలేదు. ఏర్పరచబడిన వారు అతనితోనే నిలచి యుండిరి. ఈ రోజున అదే మరల జరుగుచున్నది. చాలామంది వాక్యమును విడిచిపెట్టుచున్నారు. కాని కొందరు దానితోనే నిలచి యున్నారు. కాని ఆ గోధుమలు మరియు గురుగులు గూర్చిన ఉపమానమును గమనించండి. గురుగులను కట్ట కట్టి దహించెదరు. ఈ విశ్వాస భ్రష్ట సంఘములు చాలా గట్టిగా కట్టబడు చున్నవి. దేవుని యొక్క తీర్పు అను అగ్ని వారి మీద పడుటకు సిద్ధముగా యున్నది. కాని గోధుమలు యజమాని కొట్టులోనికి సమాకూర్చబడును.

ఇక్కడ మీరు బహు జాగ్రత్తగా గమనించవలెనని కోరుచున్నాడు. అంత్య కాలములో మలాకీ 4 నెరవేర్చబడునని దేవుడు వాగ్దానము చేసెను. అది నెరవేర వలసి యున్నది. ఎందుకనగా ఆత్మ ద్వారా జీవింపబడు దేవుని వాక్యమును ప్రవక్తయగు మలాకీ పలికెను. దానిని యేసు ప్రస్తావించెను. క్రీస్తు రెండవసారి వచ్చుటకు ముందుగా అది జరుగును. యేసు వచ్చు సమయమునకు వాక్యమంతయూ నెరవేర్చబడుట అవశ్యము. మలాకీలో చెప్పబడిన వర్తమానికుడు వచ్చునప్పుడు అన్యుల యుగము చివరి సంఘ కాలములో ముగింపునకు వచ్చును. అతడు వాక్యముతోనే నిలచి యుండును. అతడు ఆదికాండము నుండి ప్రకటన వరకు గల మొత్తం బైబిలును స్వీకరించును. సర్ప సంతానము యొద్ద అతడు ప్రారంభించి, కడవరి వర్షములో యున్న వర్తమానికుని వరకు వెళ్ళును. కాని శాఖల ద్వారా అతడు నిరాకరించబడును.

అతడాలాగుండవలసి యున్నది. ఎందుకనగా అహాబు కాలము నుండి చరిత్ర పునరావృతమగు చున్నది. అహాబు నాయకత్వము క్రింద ఇశ్రాయేలు యొక్క చరిత్ర ఎట్లుండెనో అదే ఈ అమెరికాలో తిరిగి జరుగు చున్నది. మలాకీ యొక్క ప్రవక్త

ప్రత్యక్షమగుచున్నాడు. స్వేచ్ఛగా ఆరాధించుకొనుటకు ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టిరి. ఆ స్థానికులను త్రోసివేసిరి. ఒక గొప్ప దేశమును నెలకొల్పిరి. దావీదు మొదలగు నాయకులు లేచిరి. ఆ తరువాత ఆహాబు వంటి రాజు సింహాసనము ఎక్కెను. అతనికి సూత్రధారిగా యెజెబెలు ఉండెను. ఈ అమెరికాలో కూడా అదే మనము చేశాము. మన పితరులు ఈ దేశనమునకు స్వాతంత్ర్యమును కోరి, స్వేచ్ఛారాధన కొరకు వచ్చిరి. ఈ స్థానికులను వారు త్రోసివేసి వారి దేశమును తీసికొనిరి. వాషింగ్టన్ మరియు లింకను వంటి మహామహులు ఇక్కడ లేచిరి. కాని కొంత కాలమైన తరువాత యోగ్యులైన వారి స్థానములలో శక్తిహీనులును అయోగ్యులునగు ఆహాబు వంటి వారు వచ్చిరి. వెనుక నుండి యొక యెజెబెలుచే నడిపింపబడుచు, ఆహాబు అధ్యక్ష స్థానములో కూర్చుండెను. ఈ సమయములోనే మలాకీ యొక్క వర్తమానికుడు తప్పక రావలసి యున్నాడు. ఆ తరువాత కడవరి వానలో కర్మెలు పర్వతపు ప్రదర్శన వచ్చును. దీనిని ఇపుడు జాగ్రత్తగా వాక్యములో చూడండి. మలాకీ - 3 నకు ముందున్న దూత యోహాను. అతడు తొలకరి వాన విత్తనమును నాటెను. తన కాలపు సంస్థల వలన విసర్జింపబడెను. యేసు వచ్చి రూపాంతరపు కొండ ప్రదర్శనను ఇచ్చెను. క్రీస్తు యొక్క రెండవ దూత కడవరి వాన విత్తనములు జల్లును. శాఖలకును మరియు ఆచారములకును మధ్య యేసు ఒక ప్రదర్శనగా యుండును. ఎందుకనగా ఆయన తన వాక్యమును బయలుపరచుటకు వచ్చును. తన పెండ్లి కుమార్తెను ఎత్తబడటలో కొనిపోవును. మొదటి ప్రదర్శన కర్మెలు పర్వతము. రెండవది రూపాంతరపు కొండ. మూడవది సీయోను కొండగా యుండెను.

మోషే, ఏలియా మరియు యోహానుల యొక్క వింత ప్రవర్తనను చూడండి జనులలో నుండి వారు వేరైయిరి. ఏకాంతము లోనికి వెళ్ళి అనేకులను గందర గోళములో పడవేసిరి. వారి యొక్క వర్తమానములను నిరాకరించినందుననే ఆలాగు జరిగెనని వారికి గ్రహింపు కలుగ లెదు. విత్తనము విత్తబడినది. నాట్లు వేయబడినవి. తరువాత తీర్పు జరుగును. వారు తమ కారణములను జనులకు వారు ఒక సూచనగా నెరవేర్చి యున్నారు. కావున తరువాత తీర్పు జరుగును.

ప్రకటన 13:16 ప్రకారము పెండ్లి కుమార్తె బోధించుటను ఆపవలసి యున్నదని నేను నమ్ముచున్నాను. ఎందుకగా ఉపదేశించుటకు అనుమతి పొందవలెనన్న చేతి మీద గాని నొసటి మీద గాని మృగము తన యొక్క ముద్రను వేసికొనుటకు బలవంతము చేయును. లేని యెడల బోధించుటకు అనుమతి యుండదు. శాఖలు ఆ ముద్రను వేయించుకొనును. లేని యెడల బలవంతముగా బోధను ఆపుదురు. అపుడు తన పెండ్లి కుమార్తె కొరకు గొర్రెపిల్ల వచ్చును. మహావేశ్యకు తీర్పు జరుగును.

ఇపుడు గుర్తుంచుకొనండి. ఒక ప్రత్యేక పని కొరకు మోషే జన్మించెను. అయితే ఆ వరములను పొందు వరకు అతడు తన పనిని చేయలేకపోయెను. అతడు ఎడారి లోనికి వెళ్ళి ఎదురు చూడవలసి వచ్చెను. దేవునికి ఒక నిర్ణయ కాలము ఉన్నది.

సింహాసనము మీదికి ఒక ఫరో రావలసి యున్నది. జనులు జీవాహారము కొరకు కేకలు వేయవలెను. ఆ తరువాతనే దేవుడు అతనిని పంపును. ఇది మన ఈ దినమునకు సత్యమై యున్నది.

కాని ఈ దినమున మనము ఏమి కలిగి యున్నాము? సూచక క్రియలను జరిగించు వారు కోకొల్లలుగా యున్నారు. చివరకు ఈ తరము సూచక క్రియలను వెదకు తరముగా తయారయినది. వాక్యము గూర్చి కొద్దిగా కూడా వీరికి తెలియదు. దేవుని ఆత్మ యొక్క నిజ కదలికను వారెరుగరు. వారికి రక్తము, నూనె, అగ్ని కనబడితే చాలా సంతోషించెదరు. వాక్యము వారికసలు అవసరము లేదు. ఏ సూచక క్రియ నయినా గాని వారు బలపరచుదురు. అది లేఖన పూర్వకము కాకపోయిన పరవా లేదు. దానిని గూర్చి ముందే దేవుడు మనలను హెచ్చరించెను. మత్తయి 24 లో ఆయన చెప్పెను. చివరి దినములలో రెండు ఆత్మలు చాలా సన్నిహితముగా యుండును. అయితే ఏర్పరచబడిన వారు ప్రత్యేకింపబడునట్లు చెప్పబడెను. ఎందు కనగా వారు మాత్రము మోసపుచ్చబడురు.

ఆ ఆత్మలను వేరుగా ఉన్నవని ఏ విధముగా చెప్పగలరు? వాటికి వాక్య పరీక్షను ఇయ్యుడి. వారు ఆ వాక్యమును చెప్పని యెడల దుష్ట సంబంధులే. దుష్టుడు మొదటి ఇద్దరు పెండ్లి కుమార్తెలను మోసము చేసెను. ఈ చివరి దినపు పెండ్లి కుమార్తెను మోసము చేయుటకు అతడు ప్రయత్నించును. ఆచారముల ద్వారా ఆమెను సంకరము చేయుటకు వాడు ప్రయత్నించును. లేక ఆమెకు సరిపోవు యే సూచన కైనను వాక్యము నుండి సాధారణముగా త్రిప్పి వేయును. కాని దేవుడెన్నడునూ వాక్యము కంటె ముందుగా సూచన క్రియలను ఉంచలేదు. సూచక క్రియలు వాక్యము వెంబడి వచ్చును. మెదట తన కొరకు ఒక అప్పము చేసి తీసికొని రమ్మని ఏలియా ఆ స్త్రీతో యెహోవా యొక్క మాట ప్రకారము చెప్పినప్పుడు, వాక్యము ప్రకారముగా ఆమె చేసినపుడు సరియగు సూచక క్రియ జరిగెను. మొదట వాక్యము యొద్దకు వచ్చి, ఆ తరువాత అద్భుతమును చూడము. వాక్యమను విత్తనమును ఆత్మయే జీవింప చేయును.

దేవుని చేత పంపబడిన ఏ వర్తమానికుడయినా గాని సగము వాక్యమును నమ్మి సగము వాక్యమును నిరాకరించునా? ఈ చివరి దినమున దేవుని యొక్క నిజమగు ప్రవక్త సంపూర్తిగా వాక్యమంతటిని ప్రకటించును. శాఖలు అతనిని ద్వేషించును. అతని యొక్క మాటలు బాప్తిస్మమిచ్చు యోహాను మాటల వలె కరకుగా యుండును. వారిని సర్పములని పిలచెను. కాని ముందుగా నిర్ణయింపబడిన వారు విందురు. ఎత్తబడుట కొరకు సిద్ధపడుదురు. అబ్రహాము యొక్క రాజ సంతానము, అబ్రహాము వంటి విశ్వాసమునే కలిగి యుండి ఆ వాక్యమును పట్టుకొని ఆయనతో యుందురు. ఎందుకనగా వారు ముందుగానే నిర్ణయింపబడిరి.

దేవుడు నిర్ణయించిన కాలములో చివరి దినపు వర్తమానికుడు ప్రత్యక్ష మగును. ఇది చివరి కాలమని మనందరికిని తెలియును. ఎందుకనగా ఇశ్రాయేలు తన స్వదేశమందున్నది. మలాకీ ప్రకారము ఏ సమయములో నయినా గాని ఆయన రావచ్చును. అతడు వాక్యమునకు అంకితమయి యుండుట మనము చూచెదము. అతడు ఖచ్చితముగా కనబడును. (వాక్యములో చూపింపడెను. ప్రకటన 10:7) అతని యొక్క పరిచర్యను దేవుడు నిరూపించును. ఏలియా వలె అతడు సత్యమును బోధించును. సీయోను పర్వతపు ప్రదర్శనకు సిద్ధముగా యుండును.

చాలామంది అతనిని అపార్థము చేసికొందురు. ఎందుకనగా వారికి వాక్యము వేరే విధముగా నేర్పింపబడి యున్నది. వారు సత్యమును మరో విధముగా గ్రహించు చున్నారు. అతడు వచ్చి దానిని ఎదిరించును. వారు నమ్మరు. ఆ వర్తమానికునిని కొందరు నిజమగు సేవకులు కూడా అపార్థము చేసికొందురు. ఎందుకనగా మోసగాండ్రు మరొక దానిని దేవుని సత్యమని చెప్పుచున్నాను.

కాని ప్రవక్త వచ్చును. మొదటి రాకడకు ముందు దూతగా వచ్చి ''ఇదిగో లోక పాపమును మోసికొనిపోవుచున్న దేవుని గొర్రెపిల్ల.'' అని కేకవేసినట్లు నిస్సందేహముగా ఆ విధముగానే ''ఇదిగో మహిమలో వచ్చుచున్న దేవుని గొర్రెపిల్ల'' అని అతడు కేకవేయును. ఏర్పరచబడిన వారికి వర్తమానికునిగా యోహాను వచ్చెను. అతడు సత్యమును బోధించెను. ఆ విధముగానే ఏర్పరచబడిన వారి కొరకును, వాక్యము ద్వారా జన్మించిన పెండ్లి కుమార్తె కొరకును వచ్చు ఈ చివరి వర్తమానికుడును ఉండును.

* * *

**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260